క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కొత్తూరు: స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం గోవిందని కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ ఏకాదశి కావడంతో కల్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. టీటీడీ ఆధ్యాత్మిక మండల కన్వీనర్ పాగిరి రవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు నగదును అందజేస్తున్న కెనరా బ్యాంక్ మేనేజర్ రవి

పొందూరు: కెనరా బ్యాంక్ సీఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా కెనరా విద్యా జ్యోతి పథకంలో ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ బాలికలకు కింతలి కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం.రవి గురువారం నగదు అందజేశారు. 5, 6, 7వ తరగతి చదువుతున్న బాలికలకు రూ.3వేల చొప్పున, 8, 9, 10వ తరగతి బాలికలకు రూ.5 వేల చొప్పున అందించారు. కెనరా బ్యాంక్ సిబ్బంది పి.రామ్‌కిశోర్, కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బూర్జ: మండలంలోని మదనాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11 కేవీ ఫీడర్ పరిధిలో శుక్రవారం చెట్ల కొమ్మలు తొలగించడం, మరమ్మతులు చేపట్టనున్నారు. శ్రీకాకుళం విద్యుత్ శాఖ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మదనాపురం, బూర్జ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

సరుబుజ్జిలిలో రేపు..

సరుబుజ్జిలి: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని యరగాం ఫీడర్‌లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తామని ట్రాన్స్‌కో ఈఈ ఎస్.బయన్నాయుడు గురువారం ప్రకటనలో వెల్లడించారు. ఫీడర్ పరిధిలోని చిపకాగితాపల్లి, యరగాం, సుబ్బపేట, పెద్దసవలాపురం ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగిస్తామన్నారు.

ఆర్థికసాయం



ఈశ్వరరావుకు రూ.20 వేలు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: కొత్తూరుకు చెందిన భగత్ సింగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు గురువారం తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కడుము గ్రామానికి చెందిన వలులౌతు ఈశ్వరరావుది నిరుపేద కుటుంబం. ఈయనకు రెండు కిడ్నీలు పాడవ్వడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్టు సభ్యులు రూ.20 వేలు అందజేశారు. నివగాం గ్రామానికి చెందిన ఉర్లాన వెంకటరావు, బుజ్జిమ్మలది నిరుపేద కుటుంబం. పూరిగుడిలో నివాసం ఉంటున్నారు. వీరికి రూ.15 వేలు విలువ చేసిన నిత్యావసర సరుకులు అందించారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకం..



చల్లవానిపేటలో విద్యార్థి తల్లికి ఆర్థికసాయం అందజేస్తున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

జలుమూరు: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మైత్రీ ఫౌండేషన్ సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు పట్ట త్రినాథరావు, ఆనేం శ్రీనివాసరావు తెలిపారు. చల్లవానిపేటలో ఈ ఏడాది పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సాయి గిరీష్, కె.లుధియా, దుంగ అమృతలకు రూ.మూడు, రూ.రెండు, రూ.వెయ్యి చొప్పున గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మెండ రామారావు, బోల్ల రాజారావు తదితరులు పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కరవంజ మోడల్ స్కూల్‌లో ఐదు నుంచి పది తరగతులు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. 5, 6, 7వ తరగతులకు చెందిన విద్యార్థులకు రూ.3 వేలు, పదో తరగతి విద్యార్థులకు రూ.5 వేలు అందజేశారు.



పోలాకి: పోలీస్ స్టేషన్ వద్ద పంద్రాగస్ట్ వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది, విద్యార్థులు



నరసన్నపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ



సారవకోట: దాసుపురం ప్రాథమిక పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు



పాతపట్నం: పాతపట్నంలో ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

త్రివర్ణ పతాక రెపరెపలు

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఎగురవేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్

ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమరయోధులు, వీరులు, దేశభక్తుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: కేజీబీవీలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్ఓ యశోద, సిబ్బంది, విద్యార్థులు



మెళియాపుట్టి: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ



పాతపట్నం: కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జడ్జి రోషిణి



పొందూరు: ఇండియా మ్యాప్ వద్ద దేశ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు



మెళియాపుట్టి: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



హిరమండలం: వృద్ధాశ్రమంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆశ్రమ అధ్యక్షుడు అబ్బాయి



నరసన్నపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



పాతపట్నం: మోడల్ డిగ్రీ కళాశాల వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు



ఆమదాలవలస: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్



పాతపట్నం: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: మార్పు ఈశ్వరయ్య, ఈశ్వరమ్మల జ్ఞాపకార్థం పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మార్పు విజయ్, నరసన్నపేట సివిల్ జడ్జి హరిప్రియ



కొత్తూరు: గ్రామ సచివాలయం వద్ద మాజీ సైనికులను సత్కరిస్తున్న సర్పంచ్ పడాల కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పడాల లక్ష్మణరావు



జలుమూరు: మండల పరిషత్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ వాన గోపి, అధికారులు



బూర్జ: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కర్నేన దీప, అధికారులు



ఆమదాలవలస: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ రాంబాబు



పొందూరు: కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జడ్జి జ్యోత్స్న



ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు



ఆమదాలవలస: కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి



కొత్తూరు: కోర్టు వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న జడ్జి ఎస్.మణి



నరసన్నపేట: విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం వద్ద జెండా వందనం చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు



సారవకోట: ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీడీపీఓ కామాక్షి



కొత్తూరు: మండల పరిషత్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సవర సావిత్రి



సారవకోట: మండల పరిషత్ ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, అధికారులు



హిరమండలం: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మేనక



పాతపట్నం: గురుకుల పాఠశాలలో థింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు



ఆమదాలవలస: తొగరాంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీ సీతారాం



నరసన్నపేట: మెయిన్ రోడ్డులో వంద అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న సీఎంఆర్ సిబ్బంది



నరసన్నపేట: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెరిట్ విద్యార్థులను పూర్వ విద్యార్థుల సహకారంతో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



పాతపట్నం: జాయతీ నాయకుల వేషధారణలో విద్యార్థులు



సారవకోట: చీడిపూడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రామపెద్దలు

మార్కెట్‌కు శ్రావణ శోభ



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు

కొత్తూరు: శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మహిళలు అత్యంత పవిత్రంగా వరలక్ష్మీ వ్రతం చేస్తారు. పండ్ల, పూల దుకాణాలు రద్దీగా కనిపించాయి. దుస్తులు, బంగారం కాసు వంటివి మహిళలు కొనుగోలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సును వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీ కొట్టిందని ఎస్ఐ మహమ్మద్ యాసిన్ తెలిపారు. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ట్రావెల్స్ బస్సు బయలుదేరి కొరసవాడ వైపు వెళ్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి అజాగ్రత్తగా వస్తున్న ప్రహరాజపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ మహంతి రాజారావు బలంగా ఢీకొట్టాడు. బస్సు వెనుక కుర్చున్న ప్రయాణికులు ఇజ్జాడ గురునాథం, ఆయన భార్య ఇజ్జాడ చెంచమ్మ, ఆటో డ్రైవర్ రాజారావు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు, తోటి ప్రయాణికులు పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.



ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును వెనుక నుంచి ఢీకొన్న ఆటో

వైద్యులు షణ్ముఖరావు ప్రథమ చికిత్స అందించారు. ఇజ్జాడ గురునాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాల అభివృద్ధికి, పాతపట్నం మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు రూ.20వేలు, రొంపివలస, కొరసవాడ, పెద్ద సీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆర్.ఎల్.పురం ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళాన్ని హెచ్ఎంలకు అందజేశారు. డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, వైస్ ప్రిన్సిపాల్ చక్రపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

హిరమండలం: విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి.ఉదయ్‌కుమార్, బి.మణి, జోయ్ ప్రియ, బి.చరిష్మాలకు నగదు, మెమెంటోలను అందజేశారు. హెచ్ఎం టి.కేశవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నరసన్నపేట: మండలంలోని గుండవల్లిపేట కల్యాణ మండపంలో వనమాళి శాంతారావు, పంచిరెడ్డి విశ్వనాథం ఆధ్వర్యంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. వ్రతాలను మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న దంపతులు